వ. ఇట్లుండ నంత నొకానొక సమయంబున నమ్మహీపాలుని రాణివాసంబునం గల రాణులయం దొక్కతె గర్భవతి యగుటయు నప్పు డా రేఁడు తద్వృత్తాంతంబుఁ దెలిసికొని యెంతయు విస్మయాక్రాంతుండై. 117

క. బిఱబిఱ నంతఃపురమున
కరిగి యచట రక్షణార్థమై నిలిపిన త
త్పరిచారికా సమూహముఁ
దరిఁ జేరఁగఁ బిలిచి కోపదర్శనుఁడగున్. 118

వ. వారితో నిట్లనియె. 119

గీ. ఏ మిటకు నచ్చు టాడిగి రెండేండ్లు గడచె
గర్భ మెట్లయ్యె నీరాయమ్మగారి కిపుడు
దాఁపఁ బోవక దీని సత్యమది విన్న
వించుచో మిమ్ము నేను మన్నించి విడుతు. 120

క. అటుగాక, మాయమాటల
నిటు నటు ముడిపెట్టఁబోదురేని మదీయో
ద్భట ఖడ్గధార మిము ని
ప్పట నిలువునఁ జీల్చి యుప్పుఁబాతఱ లిడుదున్. 121

క. అనవుడు నప్పరిచారిక
లనుపమ భయ విహ్వలాత్మలై యాతని కి
ట్లని; రోదేవా ! మే మే
మని నొడువఁగ నేర్చువార మజ్ఞలము గదా ! 122

వ. అందున్న విషయం బంతయు రహస్యంబుగా శివశర్మకుఁ
తెలియఁ జేయుటయు:— 136

మ. అథ దామంత్రివరేణ్యుఁ డిట్లనియె; నయ్యా! భోగవర్మా! మహా
ధిపు నాజ్ఞాపరిపాలనార్థ మయి సందేహింపఁగా నేల న
న్నుపసంహారము సేయు మిత్రఁ బిన; నీయుల్లంబునం దేమియున్
గపటత్వంబు వహింపరాదు; ప్రభునాజ్ఞన్ దీర్పుచో నెప్పుడున్.

ఆ.వె. అట్లు నీవు నన్ను నపగతాసు నొనర్ప
సంశయించితేని సత్వరముగ
నాఁడు నేన యాత్మనాశంబుఁ గావించు
కొందుఁ; దప్ప దింక మ్రిందు టిచట. 138

చ. అనినఁ దదీయవాక్యముల కచ్చెరు వందుచు భోగవర్మ యా
తనిఁ గని "యో యి బ్రాహ్మణావతంసము! యేమిది! యిట్లు పల్కెదే? వి
ఘనతరనీతి యేమిటికిఁ గంటి స్వనాశముఁ గోరుకొందు రే
పనివడి యెట్టివారయినఁ? బ్రాణము లింత నిరర్థకంబులే!

క. చా వనిన నెంతమాత్రము
భావమునను గలఁతపడవు! పైగా నిను నేఁ
బోవిడిన బ్రదుక నన్; దీ
త్రీవర మిట్లిల గలిగెఁ దెలుపఁ గదయ్యా! 140

వ. నీ విచిత్రాభినివేశంబు నాకు వివరింపక తప్ప; దప్పు తప్పిన
నొట్టెమ్మిదీ" యని భోగవర్మ సవినయంబుగను సకౌతు

భేద మెఱుంగక మనఁగిత్రి
మాందుష్టుం డెంత తలఁచె నది గనుఁగొనిరే ? 145

క. శివశర్మను దునిమినచోఁ
దవ్వులు ననావృష్టి యనుచుఁ దా నెఱిఁగియుఁ, గై
తవమున మన దేశం బిప్పు
డనగ్రహముచే నశింప నాత్మఁ దలంచెన్. 146

వ. అతని కట్టి దురుద్దేశములు లేనియెడ శివశర్మ నిందేల వధింపఁ
బంచి యుండు ? 147

క. హంతలు లేనే తన కట
శాంతుం డగు నీద్విజన్మ సచివశ్రేష్ఠున్
మంతనమునఁ గడతేర్పఁగఁ?
జింతింపుఁడు తత్కుయుక్తిచేష్టల తెఱఁగుల్. 148

ఉ. మంతనమందుఁ గేవలము మాఱుచెఱం బడకుండునట్లు లే
మంతిరిఁ జంపఁగాఁ దగిన మానిసు లెవ్వెడ లేక కాదు; మ
ద్వెంత్ర, నుపాంతదేశ మిది చేద్పడఁగాఁ దలపోసె నమ్మహా
కాంతుఁడు; దీన సంశయము గల్గ దోకించుక యేని యారయన్.

క. కావున సచివోత్తముఁడగు
నీవిప్రు వధింపఁగూడ దిట మన; మితఁడున్
జీవత్యాగం బీయెడఁ
గావింపక యుండఁజూడఁగాఁ దగు మనకున్. 150

ఘోర హోమము నొనరించె దారుణముగ
యోగనందుండు నాశంబు నొందునట్లు. 243

గీ. అంతఁ దద్ఘోరకృత్యాప్రకారమున
నవనిపాలుండు దాహజ్వరార్తుఁ డగుచు
సప్తమ దినంబునందు పంచత్వ మొందెఁ
గటకటా! యాత్మ భాగ్యభోగ్యములు వాసి. 244

క. ధరణిపుఁ డతఁ డవ్విధమున
స్మరణీయుండైన వెనుక శకటాలుఁడు మ
త్సరమునఁ దత్సుతుఁ డగు నా
హిరణ్యగుప్తుని వధించి స్వేచ్ఛావృత్తిన్. 245

గీ. పూర్వనంద మహీపాల పుత్త్రుఁ జంద్ర
గుప్తు రాజ్య లక్ష్మి విశిష్టుఁ జేసి
కడఁకఁ దదామాత్య మొల్ల నిష్కంటక మయి
చిరము నెలయంగఁ దన మదిఁ జింతచేసి. 246

శా. బుద్ధిన్ గీష్పతి కుద్దియై నెలయు తన్మూఢదేవుఁ జాణక్యు సం
శుద్ధాత్మున్ దగురీతి నాన్నృపున కచ్చో మంత్రిగా నిల్పి, తా
నద్ధాత్రీపతి యాజ్ఞనొంది కృతికృత్యత్వంబునన్ దృష్టుఁడై
యుద్ధీరాగ్రణి కాన కేఁగె సుతశోకాత్యంత నిర్విణ్ణుఁడై. 247

గీ. అనుచు నవ్విప్రుఁడు వచింప విని జగమున
నేది గనుఁగొన్న నస్థిరంబే యయి కనఁ

ఓమ్!

# ఆంధ్ర
# కథాసరిత్సాగరము.

కథాపీఠలంబకము. ౧

---

## షష్ఠ తరంగము.

గీ. మాల్యవంతుండు నట్టులి మ్మహిఁ మనుష్య
జన్మ మొంది గుణాఢ్యసంజ్ఞఁ దనరుచు
సాతవాహన మేదినీశ్వరుని చెంత
మంత్రిపదస్థితుండయి మనుచునుండి. 1

వ. ఒకానొక సమయంబున న మ్మేదినీకాంతుని సమక్షంబునఁ గొండొక నిమిత్తంబునకై తా నొనరించిన ప్రతిజ్ఞ ననుపాలించుకొనుచుం దన నిజాభ్యస్తంబులైన సంస్కృతాది భాషల మూఁడింటినిం బరిత్యజింపవలసినవాఁ డయ్యె, నయ్యనంతరంబున:— 2

సీ. ఆగీతి భాషాత్రయము వీడి తత్పరి
త్యాగంబువలన ఖిన్నాత్ముఁ డగుచు
వింధ్యవాసినిని సేవింపఁ ఏత్సన్నిధి
కరిగి, యాదేవియాజ్ఞానుగతిని

